తెలంగాణ
కంటి వెలుగు

నివారింపతగ్గ
అంధత్వముక్త
తెలంగాణ

జీవిస్తూ రక్తదానం
మరణిస్తూ నేత్రదానం

దృష్టి పరీక్ష శిబిరం
వాడకం దారుల సహాయ పుస్తకం
(User Guide)

ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ
తెలంగాణ ప్రభుత్వం

కంటి వెలుగు
శిబిరం సంక్షిప్త సమాచారం

టేబుల్-1

ఆరోగ్య పత్రం నమోదు

సిబ్బంది: ఆశా -2

↓

టేబుల్-2

దృష్టి పరీక్ష కేంద్రం

సిబ్బంది: ఆశా (3 మీటర్ల చార్ట్)

↓

ట్యాబ్ 1
నమోదు వివరాలు
& 1-6 ఖాళీలను
(విజువల్ ఆక్యుటీ
నుండి వైద్య సలహా చీటీ)

టేబుల్-3

3ఎ	3బి	3సి
సామాన్య & దృష్టి ఆరోగ్య చరిత్ర	కంటిముందు భాగం పరిశీలన (యాంటీరియర్ సెగ్మెంట్)	మందుల వితరణ

సిబ్బంది: వైద్యాధికారి, ఎ.ఎన్.ఎమ్

↓

టేబుల్-4

4ఎ	4బి
ఆబ్జెక్టివ్ రిఫ్రాక్షన్ (యంత్రంచే దృష్టి పరీక్ష)	సబ్జెక్టివ్ రిఫ్రాక్షన్ (కటకములచే దృష్టి పరీక్ష) 6 మీటర్ల చార్ట్

సిబ్బంది: ఆప్టోమెట్రిస్ట్ & ఆశ

↓

ట్యాబ్ 2
ఆప్టోమెట్రిస్ట్ పరిశీలన
ఫలితాలు & కళ్ళద్దాలు
ధరించిన ఫోటో

టేబుల్-5

5ఎ	5బి
కళ్ళద్దాల పంపిణి లేక కళ్ళద్దాల కోసం అభ్యర్థన	సమాచారం పొందుపరచడం & కళ్ళద్దాలతో ఫోటో

సిబ్బంది: డి.ఇ.ఓ., ఎ.ఎన్.ఎమ్.

↓

నిష్క్రమణ

(టేబుల్-3 నుండి నిష్క్రమణకు: దృష్టి 6/6 లేదా అంకా మెరుగ్గా ఉంటే)

టేబుల్-1 ఆరోగ్య పత్రం నమోదు

ఆరోగ్య పత్రంలో వ్యక్తిగత వివరాల నమోదు

↓

ఆధార్ కార్డు: ప్రాథమిక వ్యక్తిగత వివరాల రికార్డు కోసం

↓

కంటి పరీక్ష కొరకు వచ్చిన వ్యక్తి దృష్టి పరీక్షా కేంద్రానికి వెళతాడు

- **ఎవరు చేస్తారు**
  - ఇద్దరు ఆశాలు (అక్రెడిటెడ్ సోషల్ హెల్త్ ఆక్టివిస్ట్స్)
- **ఎంతసేపు**
  - ఆరోగ్య పత్రం ఇవ్వడానికి, కొంత సమాచారం సేకరించడానికి 2-3 నిమిషాలు
- **ఆశించే ఫలితం**
  - వ్యక్తిగత వివరాలు

టేబుల్-2 దృష్టి పరీక్ష కేంద్రం

ఒక ఆశ
దృష్టి పరీక్షా కేంద్రం వద్ద ఉంటుంది

↓

స్నెలెన్ ఛార్టులు ఉపయోగించి దగ్గర / దూరపు చూపు కొలవబడుతుంది → పాటించవలసిన విధానం కింద వివరించబడింది



దూరపు చూపు తీక్షణత

- **స్నెల్లెన్ చార్ట్**
  - ఈ చార్టు దూరపు చూపు తీక్షణత కొలవడానికి ఉపయోగించబడుతుంది. ఇది 3 మీటర్ల దూరం నుండి 6/12 చదవవచ్చు.
  - ఇది 2 వరసల అక్షరాలతో గాని, పైన, కుడి, కింద, ఎడమ 4 విభిన్న దిక్కులలో ఉండే టంబ్లింగ్ **E** అక్షరంతో గాని ముద్రించబడుతుంది.
  - మొదటి వరుసలో ఒక పెద్ద అక్షరం ఉండి, 6/60 తరువాత వరుసలలో అక్షరాల సంఖ్య పెరుగుతూ, వాటి సైజు తగ్గుతూ వచ్చేలా ఉంటుంది. 6/12

- **పద్ధతి**
  - ✦ పరీక్షకు వచ్చే వ్యక్తిని ఛార్టు నుంచి3 మీటర్లు లేదా 10 అడుగుల దూరంలో కూర్చోబెట్టాలి.
  - ✦ దృష్టి తీక్షణతని ఒకసారి ఒక కన్నుకు కొలవాలి (ఒకసారి ఒక కన్ను మాత్రమే).
  - ✦ వ్యక్తి ఎడమ కంటిని కప్పుకుని (అతడు/ఆమె తన అరచేయి లేదా ఒక అక్లూడర్ సహాయంతో), అక్షరాలని పైకి చదవటం లేదా టంబ్లింగ్ **E** అక్షరాల దిక్కులను చెప్పటం గానీ చేస్తాడు.
  - ✦ పరీక్షించబడే వ్యక్తి దృష్టి తీక్షణత అతను చదవగలిగే వరసల్లో అతి చిన్నదానిగా పరిక్షించే వ్యక్తి నిర్ధారణ చేస్తాడు.
  - ✦ ఇదే పద్ధతిని రెండవ కంటికి కూడా పాటిస్తారు (ఇంతకు ముందు పరీక్ష చేసిన కంటిని మూసివేసి).

- **పరీక్షింపబడే వ్యక్తికి సూచనలు**
  - ✦ అక్షర మాల ఛార్టు చదివేందుకు, చార్టుపై అక్షరాలను మొట్టమొదటి వరసతో మొదలు పెట్టి, ఎడమ నుండి కుడికి చదవండి.
  - ✦ టంబ్లింగ్ ఇ-చార్టు చదివేందుకు, అన్నిటికంటే పైనున్న వరసలో మొదలు పెట్టి ఎడమ నుండి కుడికి జరుగుతూ, **E** అక్షరంలో గీతలు ఉన్న భాగం ఏవైపు ఉందో చెప్పండి.

దగ్గర చూపు తీక్షణత

- **దగ్గర చూపు చార్టు**
  - ✦ చార్టుని దగ్గర చూపు తీక్షణత కొలవడానికి ఉపయోగిస్తారు.
  - ✦ టంబ్లింగ్ **E** ఛార్టు కుదించిన ఆకృతిని, ఇంకా పాఠ్య విషయంలో N6 వంటి వివిధ సైజుల పేరాగ్రాఫ్‌లని కలిగి ఉంటుంది.
- **పద్ధతి**
  - ✦ పరీక్ష నిర్వహించే వ్యక్తి ఛార్టు లేదా చిన్న పుస్తకాన్ని 30-40 సె.మీ. (మామూలుగా ఏ వ్యక్తి అయినా చదవగలిగే దూరం) దూరంలో పట్టుకుంటాడు.
  - ✦ దృష్టి తీక్షణత ఒకసారి ఒక కన్నుకు కొలవబడుతుంది. (అంటే ఒకసారి ఒక కంటికి మాత్రమే).
  - ✦ పరీక్ష చేయించుకునే వ్యక్తి ఎడమ కంటిని కప్పుకుని (అతని/ఆమె అరచేయి / అక్లూడర్) పారాగ్రాఫ్ /టంబ్లింగ్ **E** దిశలను గానీ బయటికి చదువుతాడు.
  - ✦ పరీక్షించే వ్యక్తి, పరీక్షింపబడే వ్యక్తి దృష్టి తీక్షణత, అతడు ఆ కంటిలో చదవగల వరసల్లో అతి చిన్న దానిగా నమోదు చేస్తాడు.
  - ✦ ఇదే పద్ధతిని రెండవ కంటికి కూడా పాటిస్తారు. (ఇంతకు ముందు పరీక్షించిన కంటిని మూసివేసి).



- **పరీక్షింపబడే వ్యక్తికి సూచనలు**
  - ✦ పేరాగ్రాఫ్ చదవడానికి: ఛార్టుపై ఉన్న విషయాన్ని / అక్షరాలను ఎడమ నుండి కుడికి చదవండి. (ఉర్దూ అక్షరాలైతే, కుడి నుంచి ఎడమకు చదవండి.
  - ✦ టంబ్లింగ్ **E** ఛార్టు చదివేందుకు: అన్నిటికంటే పై వరసలో మొదలు పెట్టి, ఎడమ నుంచి కుడికి చూస్తూ **E** అక్షరంలో గీతలు ఏ దిశలో ఉన్నాయో చెప్పండి.
- **ఎవరు చేస్తారు**
  - ✦ ఒక ఆశ
- **ఎంతసేపు**
  - ✦ ప్రతి వ్యక్తికి 3-5 నిమిషాలు
- **ఆశించే ఫలితం**
  - ✦ వ్యక్తి యొక్క దృష్టి తీక్షణత కొలతలు దూరము మరియు దగ్గర (ఇది కళ్ళజోడు లేకుండా లేక ఇప్పుడు వాడుతున్న కళ్ళజోడుతో కావచ్చును) ఒకవేళ చిన్న అక్షరం గుర్తించలేకపోతే తక్షణమే ఆశా వర్కరు దగ్గర చూపు సమస్య నిర్ధారించి ఆప్టిమెట్రిస్ట్ వద్దకు పంపబడుతుంది.

టేబుల్ -3 సామాన్య మరియు దృష్టి ఆరోగ్య చరిత్ర, పరిశీలన & మందుల పంపిణీ

3ఎ. సామాన్య మరియు దృష్టి ఆరోగ్య చరిత్ర

- **సామాన్య ఆరోగ్య చరిత్ర**
  - ✦ డయాబెటిస్ మెల్లిటస్ కలిగి ఉన్నారా !
  - ✦ హైపర్ టెన్షన్ (అధిక రక్తపోటు) కలిగి ఉన్నారా!
- **దృష్టి ఆరోగ్య చరిత్ర**
  - ✦ దృష్టిలోపం కలిగి ఉన్నారా?
  - ✦ ఏమైనా కంటి శస్త్ర చికిత్సలు జరిగినాయా?
  - ✦ కళ్ళు ఎర్రబడ్డాయా?
  - ✦ కళ్ల నుండి నీరు కారుతుందా?
- **ఎవరు చేస్తారు**
  - ✦ వైద్యాధికారి మరియు ఎ.ఎన్.ఎమ్.
- **ఎంతసేపు**
  - ✦ 2 లేక 3 నిమిషాలు ప్రతివ్యక్తికి
- **ఆశించే ఫలితం**
  - ✦ సామాన్య మరియు దృష్టి ఆరోగ్య చరిత్ర

3బి. కంటి ముందు భాగం పరీక్ష (యాంటీరియర్ సెగ్మెంట్)

- **పద్ధతి**
  - ✦ కింది రకాల కంటి ముందుభాగం సమస్యల పరీక్ష మరియు నిర్ధారణ
    - ◗ శుక్లం.
    - ◗ శుక్లపటలం (కార్నియా) పరిస్థితి (అంటు వ్యాధి/గాయం లేదా గాటు మొదలగునవి.)
    - ◗ మెల్ల కన్ను
    - ◗ టెరిజీయం (ఆర్మము) మొదలైనవి.
  - ✦ పరీక్షించే వ్యక్తి, ఒక pen torch ను (with diffuse light) పరీక్షించబడే వ్యక్తి కంటి మీదకి ప్రసరింపజేసి (కంటి ముందు భాగంలో) ఏవైనా సమస్యలు ఉన్నాయేమో పరీక్షిస్తాడు.
  - ✦ ఏవైనా రోగ లక్షణాల ఉనికిని గమనిస్తే, ఆ లక్షణాలను కంటి పరీక్షా శిబిరంలో (screening camp) ఇచ్చిన బొమ్మల పుస్తకం (ఫ్లిప్ బుక్) తో సరిపోల్చి, పరిస్థితిని పరీక్ష చేసిన వ్యక్తి నమోదు చేస్తాడు.
- **ఎవరు చేస్తారు**
  - ✦ వైద్యాధికారి (యం.ఓ) పెన్ టార్చి ఉపయోగించి
- **ఎంతసేపు**
  - ✦ 2 లేక 3 నిమిషాలు ప్రతి వ్యక్తికి (పరీక్షించే వ్యక్తి అనుభవాన్ని బట్టి)
- **ఆశించే ఫలితం**
  - ✦ కంటి ముందు భాగంలో సమస్యలు (పైన చెప్పిన విధంగా ఏమైనా ఉంటే)

3సి. మందుల వితరణ

- **పద్ధతి**
  - ✦ వ్యక్తికి ఈ క్రింది విధమైన కంటి సమస్యలు ఉంటే వైద్యాధికారులు మందుల చీటి రాస్తారు
    - ◗ కండ్లకలక (కంజంక్టివైటిస్)
    - ◗ ఏమైనా కంటి సంక్రమణలు లేక ఎలర్జీలు మొదలగునవి
    - ◗ సమాన్యమైన మందులు ఏమైనా
  - ✦ పరీక్ష అనంతరం ఈ మందులు ఇవ్వబడతాయి
- **ఎవరు చేస్తారు**
  - ✦ వైద్యాధికారి (యం.ఓ) మరియు ఎ.ఎన్.ఎమ్
- **ఎంతసేపు**
  - ✦ ప్రతి వ్యక్తికి 2 నిమిషాలు (అవసరాన్ని బట్టి)
- **ఆశించే ఫలితం**
  - ✦ మందుల చీటి మరియు వితరణ

టేబుల్ -4 యంత్రంచే కంటి పరీక్ష (ఆటోరిఫ్రాక్టర్‌తో)

4ఎ. యంత్రంతో దృష్టి పరీక్ష (ఆబ్జెక్టివ్ రిఫ్రాక్షన్ - ఆటోరిఫ్రాక్టర్‌తో)

- **ఆటోరిఫ్రాక్టర్**
  - ✦ ఆటోరిఫ్రాక్టర్ ఒక వ్యక్తి కంటి వక్రీభవన స్థితిని (అంటే దగ్గర చూపు (మయోపియా), దూరపు చూపు (హైపరోపియా) లేదా ఆస్టిగ్మాటిజం) త్వరగా అంచనా వేసేటందుకు, ఇంకా ఆ వ్యక్తికి సరైన కళ్ళజోడు సూచించడం అవసరమా లేదా అని నిర్ణయించడానికి వాడే ఒక పరికరం.
- **పద్ధతి (ఏ రకం పరికరం, లక్ష్యం వాడతామో దానిని బట్టి)**
  - ✦ పరీక్షింపబడే వ్యక్తి ఒక అద్దం ద్వారా చిన్న లైట్లను లేదా ఒక చిత్రాన్ని చూస్తాడు.
  - ✦ పరికరం, ఒకేసారి రెండు కళ్ళకీ లేదా ఒక్కసారికి ఒక్కకంటి వక్రీభవన స్థితిని కొలుస్తుంది.
- **పరీక్షింపబడే వ్యక్తికి సూచనలు**
  - ✦ దయచేసి స్క్రీన్ / తెర మధ్యలో ఉన్న లైట్లు లేదా లక్ష్యం వైపు చూడండి.
- **ఎవరు చేస్తారు**
  - ✦ 1 ఆప్టోమెట్రిస్ట్ మరియు 1 సహాయ సిబ్బంది
- **ఎంతసేపు**
  - ✦ 2 నిమిషాలు ప్రతి వ్యక్తికి
- **ఆశించే ఫలితం**
  - ✦ కంటియొక్క వక్రీభవన స్థితి, వ్యక్తికి కళ్ళజోడు అవసరమా లేదా

4బి. కటకాలచే కంటి పరీక్ష (సబ్జెక్టివ్ రిఫ్రాక్షన్)



- **ట్రయల్ లెన్స్ సెట్టు మరియు దృష్టి తీక్షణత పరీక్షా ఛార్టులు**
  - ✦ పాజిటివ్ (ధనాత్మక), నెగెటివ్ (ఋణాత్మక) పవరు కలిగిన స్ఫెరికల్ (గోళాకారం), సిలెండ్రికల్ (స్థూపాకార) లెన్సులు కలిగిన ట్రయల్ లెన్స్ సెట్టును వాడుతారు.
  - ✦ ఒక వ్యక్తి కంటి వక్రీభవన స్థితిని పరీక్షించేటప్పుడు అద్దాలను (లెన్స్‌లను) నిలిపి ఉంచడానికి ఒక ట్రయల్ ఫ్రేమ్ (కళ్ళజోడు ఫ్రేమ్ వంటిదే) ను వాడుతారు.
  - ✦ సబ్జెక్టివ్ రిఫ్రాక్షన్ పద్ధతి పాటించేటప్పుడు ఒక కంటిని మూసి ఉంచడానికి వాడే అస్పష్టమైన లెన్స్ (occluder lens).
- **పద్ధతి**
  - ✦ పరీక్షించే వ్యక్తి పర్యవేక్షణలో, ఎవరికైతే వక్రీభవన దోషం (4ఎ అంశంలో కనుగొన్నట్లుగా) ఉందో, వారిని తమకు సరైన చూపునిచ్చిన లెన్సులను ఎంచుకొమ్మని, దోషాన్ని సరిచేయటం ఇందులో లక్ష్యం.
  - ✦ పరీక్షించబడే వ్యక్తిని ఛార్టు నుంచి 6 మీటర్లు లేదా 20 అడుగుల దూరంలో కూర్చోబెట్టాలి.
  - ✦ అస్పష్టమైన లెన్స్ (occluder lense) ,సహాయంతో ఒక కంటిని మూసివేసి, ట్రయల్ సెట్‌లో అద్దాలను వాడి 4ఎ అంశంలో రాబట్టిన వక్రీభవన విలువలు సరైనవా కావా అని పరీక్షించే వ్యక్తి సరిచూస్తాడు.
  - ✦ పరీక్షించే వ్యక్తి, అద్దాల పవరును పెంచటం లేదా తగ్గించటం చేసి, పరీక్ష చేయించుకునే వ్యక్తిచే స్నెలెన్ ఛార్టులో చిన్న వరస చదివించి, "ఈ వరస అద్దం ఉంటే బాగుందా, లేకపోతే బాగుందా" అని అడుగుతాడు.
  - ✦ అత్యుత్తమ దృష్టి తీక్షణత సవరణ సాధించేదాకా ఇదే పద్ధతిని కొనసాగించాలి.
  - ✦ రెండవ కంటికి కూడా (ఇంతకు ముందు పరీక్షించిన కన్ను మూసేసి) ఇదే పద్ధతి మళ్ళీ ఉపయోగించాలి
  - ✦ <u>ఫలితం:</u> పరీక్ష చేయించుకున్న వ్యక్తికి అత్యంత అనుకూలమైన లెన్స్/అద్దం ఏదో గుర్తించగలగాలి.
- **ఎవరు చేస్తారు**
  - ✦ 1 ఆప్టోమెట్రిస్ట్ మరియు 1 సహాయ సిబ్బంది
- **ఎంతసేపు**
  - ✦ 5 నుండి 10 నిమిషాలు ప్రతివ్యక్తికి (వక్రీభవన దోషం పరిమాణం మరియు పరీక్షించే వ్యక్తి అనుభవం మీద ఆధారపడి ఉంటుంది)
- **ఆశించే ఫలితం**
  - ✦ కంటి యొక్క వక్రీభవన స్థితి కొలవడం మరియు కళ్ళజోడు నిర్ధేశించడం (అవసరమైనచో)

దగ్గర చూపు తీక్షణత

- **దగ్గర చూపు చార్టు**
  - ✦ చార్టుని దగ్గర చూపు తీక్షణత కొలవడానికి ఉపయోగిస్తారు.
  - ✦ టంబ్లింగ్ **E** ఛార్టు కుదించిన ఆకృతిని, ఇంకా పాఠ్య విషయంలో N6, N12, N24, N36 ల వంటి వివిధ సైజుల పేరాగ్రాఫ్‌లని కలిగి ఉంటుంది.
- **పద్ధతి**
  - ✦ పరీక్ష నిర్వహించే వ్యక్తి ఛార్టు లేదా చిన్న పుస్తకాన్ని 30-40 సె.మీ. (మామూలుగా ఏ వ్యక్తి అయినా చదవగలిగే దూరం) దూరంలో పట్టుకుంటాడు.



  - ✦ దృష్టి తీక్షణత ఒకసారి ఒక కన్నుకు కొలవబడుతుంది. (అంటే ఒకసారి ఒక కంటికి మాత్రమే).
  - ✦ పరీక్ష చేయించుకునే వ్యక్తి ఎడమ కంటిని కప్పుకుని (అతని/ఆమె అరచేయి / అక్లూడర్) పారాగ్రాఫ్ /టంబ్లింగ్ **E** దిశలను గానీ బయటికి చదువుతాడు.
  - ✦ పరీక్షించే వ్యక్తి, పరీక్షింపబడే వ్యక్తి దృష్టి తీక్షణత, అతడు ఆ కంటిలో చదవగల వరసల్లో అతి చిన్న దానిగా నమోదు చేస్తాడు.
  - ✦ ఇదే పద్ధతిని రెండవ కంటికి కూడా పాటిస్తారు. (ఇంతకు ముందు పరీక్షించిన కంటిని మూసివేసి).
- **పరీక్షింపబడే వ్యక్తికి సూచనలు**
  - ✦ పేరాగ్రాఫ్ చదవడానికి: ఛార్టుపై ఉన్న విషయాన్ని / అక్షరాలను ఎడమ నుండి కుడికి చదవండి. (ఉర్దూ అక్షరాలైతే, కుడి నుంచి ఎడమకు చదవండి.
  - ✦ టంబ్లింగ్ **E** ఛార్టు చదివేందుకు: అన్నిటికంటే పై వరసలో మొదలు పెట్టి, ఎడమ నుంచి కుడికి చూస్తూ **E** అక్షరంలో గీతలు ఏ దిశలో ఉన్నాయో చెప్పండి.
- **ఎవరు చేస్తారు**
  - ✦ ఆప్టిమెట్రిస్ట్ దగ్గర చూపుని గుర్తించి నిర్ధారిస్తారు
- **ఎంతసేపు**
  - ✦ ప్రతి వ్యక్తికి 3-5 నిమిషాలు
- **ఆశించే ఫలితం**
  - ✦ వ్యక్తి యొక్క దృష్టి తీక్షణత కొలతలు దూరము మరియు దగ్గర (ఇది కళ్ళజోడు లేకుండా లేక ఇప్పుడు వాడుతున్న కళ్ళజోడుతో కావచ్చును) ఒకవేళ చిన్న అక్షరం గుర్తించలేకపోతే తక్షణమే ఆప్టోమెట్రిస్ట్ దగ్గర చూపు సమస్య నిర్ధారించి అద్దాలు ఇవ్వబడతాయి.

టేబుల్-5 కళ్ళజోళ్ళ వితరణ మరియు సమాచారం నమోదు

- **కళ్ళజోడు వితరణ**
  - ✦ తేలికపాటి వక్రీభవన దోషాలకు, కంటి అద్దాలను పరీక్షా శిబిరం నిర్వహించిన రోజునే పంపిణీ చేయవచ్చు.

- **మరొక పరీక్షా శిబిరం నిర్వహణ రోజున పంపిణీ**
  - ✦ ఎక్కువ వక్రీభవన దోషాలకు, స్థూపాకార దోషాల వంటి క్లిష్టమైన వాటికి వైద్య సలహా చీటి ఉండాలి.
  - ✦ ఈ సలహా చీటిని అనుసరించి, వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా కంటిజోడు తయారికి ఆర్డరు ఇవ్వాలి.
  - ✦ ఇలాంటి సలహా చీటీలున్న వ్యక్తులందరికీ, మరొక శిబిరం నిర్వహించే రోజున కళ్ళజోళ్ళు తీసుకునేందుకు రావలసిందిగా, సమయం, తారీఖు తెలియజేయాలి.

- **ఎవరు చేస్తారు**
  - ✦ డి.ఇ.ఓ., ఎ.ఎన్.ఎమ్.
- **ఎంతసేపు**
  - ✦ 3 నుండి 5 నిమిషాలు ప్రతి వ్యక్తికి (వైద్య సలహా చీటి ఆధారంగా)
- **ఆశించే ఫలితం**
  - ✦ తయారుగా ఉన్న కళ్ళద్దాల వితరణ (లేక) ప్రత్యేక కళ్ళద్దాలు పొందే తేది నిర్ణయం

వివరాల నమోదు

- **వివరాల నమోదు రెండు టేబుల్స్ వద్ద జరుగుతుంది**
  - ✦ టేబుల్ 3 వద్ద పరీక్ష పూర్తయిన తర్వాత
    - వ్యక్తిగత వివరాలు
    - దూర, హ్రస్వ దృష్టి తీక్షణతలు
  - ✦ సామాన్య మరియు దృష్టి ఆరోగ్య చరిత్ర
    - కంటిముందు భాగం పరిశీలన (యాంటీరియర్ సెగ్మెంట్ ఇవాల్యుయేషన్) వివరాలను ఒక టాబ్లెట్ కంప్యూటర్‌లో పొందుపరుస్తారు
    - మందుల చీటి మరియు పంపిణీ వివరములు (అవసరాన్ని బట్టి)
  - ✦ టేబుల్ 5 వద్ద కళ్ళద్దాల వితరణ / ఆర్డర్ పూర్తి అయిన తర్వాత
    - ఆప్టోమెట్రిస్ట్ పరిశీలన ఫలితాలు
    - ఆరోగ్య పత్రం యొక్క ఫోటో
    - కళ్ళద్దాలు ధరించిన వ్యక్తి ఫోటో

ఫ్లిప్ ఛార్ట్

దృష్టిలోపాలు – రిఫ్రాక్టివ్ దోషం | Uncorrected refractive error



సాధారణ చూపు / దృష్టి



మసక చూపు / దృష్టి



టెరిజియమ్ | Pterygium



శుక్లం Cataract



పెద్ద వారిలో శుక్లం
Cataract (in adults)

మెల్ల కన్ను Squint

కార్నియా అంధత్వం

Corneal Blindness





Corneal Scar (injury/infections, etc.)

ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ
తెలంగాణ ప్రభుత్వం